నేడు కురిసిన వాన

ఈ రోజు కురిసిన వాన

అంత పచ్చగా లేదు.

కుప్పనూర్చే వేళ, కళ్ళల్లో చిక్కుకున్న దూళి పొగలను

నెమ్మదిగా తుడుచుకున్నట్లు, బరువైన కంటస్వరముతో, నేలపై కురిసింది.

ఘచ్చదనం, అంత సులబంగా నేలను తాకటానికి, అది కేవలం ఒక భాష కాదు.

రాసిపట్టరాని వరుస కలతల, నిప్పు గమకం.

హాలికుణి కటినమైన ఓర్పుకు ఏ పోలిక ఉంధి?

ఆ గరుకుబారిన చేతుల కాటుక గీతలను, ఏ కవిత్వం ఓదార్చగలదు?

వలస వెళ్ళిపోయిన పచ్చదనం, హరివిల్లుల అంతస్తుగా మారింది.

అక్కడ, ఎంత వెతికినా, చీకటి కనపడదు.

ఎన్నో రాత్రులు, కృత్రిమ కాంతులలో, ఉదయాన్నే మరపిస్తున్నాయి.

ఒక్క ఆకలి మాత్రం, మరపుకు రాలేదు.

ఒక్క ఆకలి మాత్రం, ఏ పెద్ద ఊరిలో ఐనా, తన పేరు మార్చుకోలేదు.

రాళ్ళను పగులకొట్టలేని నాగలి, నీళ్ళు లేని చోట బ్రతకలేని పంట, పలుకుదాటని గొంతులో, విషమై,

ఇదేనా ఈ ప్రపంచపు కొత్త ఆవిష్కరణ? అని ప్రశ్నిస్తున్నాయి.

ఎప్పుడూ ఒకేలా జీవితాన్ని చూసిన, ఆ గట్టు విడిచిన, ఘ్న్యాపకాల కలల ఊసులనూ,

ఇంకా ఆ పచ్చదనంపైన మమకారం కోల్పోలేని, ఆ చేదు కధలనూ,

స్వీకరించే, నాట్లుపెట్టబడని ఈ భాషలో, ఇంకెంతకాలమో ఈ రాధికోథ.